క్లుప్తంగా

వృద్ధులకు వస్త్రదానం



వృద్ధులకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న సిక్కోలు సంస్థ ప్రతినిధులు

శ్రీకాకుళం కల్చరల్ : నగరంలోని బొందిలీపురంలో ఖ్యాతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఆదివారం వస్త్రాలు పంపిణీ చేశారు. మాతృ దినోత్సవం పురస్కరించుకుని సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో వస్త్రాలతో పాటు పండ్లు, సీలింగ్ ఫ్యాన్లు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యురాలు గిరిజ మహాలక్ష్మీ, దుర్గమ్మ, అవినాష్, జగదీష్, నవీన్, భాస్కర్, రాజు యాదవ్ పాల్గొన్నారు.

జఠలేశ్వరునికి మామిడిపండ్ల నైవేద్యం


పూజలందుకుంటున్న స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని నక్కవీధిలో ఉమా జఠలేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం సందర్భంగా మామిడిపండ్ల నైవేద్యం సమర్పించారు. ఆలయ అర్చకులు అశ్వినీకుమార్, మహేష్ ఆధ్వర్యంలో స్వామికి అభిషేకార్చనలు నిర్వహించారు. మామిడి పండ్ల సీజన్ ప్రారంభం కావడంతో వాటిని భక్తులు ప్రత్యేకంగా సమర్పించారు.

‘మండే’ ఎండలోనూ ప్రశాంతంగా!

- ఉదయం నుంచీ బారులు తీరిన ఓటర్లు
- శ్రీకాకుళంలో సాయంత్రం 5.30 వరకూ రద్దీగా పోలింగ్ కేంద్రాలు

శ్రీకాకుళం : మండుటెండలను కూడా లెక్కచేయకుండా ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. శ్రీకాకుళం నగరంలో ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం కానుండగా ఆరుగంటల నుంచే క్యూలైన్ కాశారు. మహిళలు అధిక సంఖ్యలో ఓటువేసేందుకు తరలివచ్చారు. మధ్యాహ్నం 12 గంటలకు ఇదే పరిస్థితి కనిపించింది. అటు తర్వాత క్యూలైన్ తగ్గుతూ వచ్చింది. రెండు నుంచి మూడున్నర వరకు దాదాపుగా పోలింగ్ కేంద్రాలన్నీ ఖాళీగా కనిపించాయి. మళ్లీ 3:30 గంటల నుంచి 5:30 వరకు పోలింగ్ కేంద్రాలు రద్దీగా కనిపించాయి. ఆరుగంటలయ్యేసరికి ఓ 20 పోలింగ్ కేంద్రాలు మినహా మిగతా అన్ని కేంద్రాల్లో ఓటింగ్ పూర్తయింది. వృద్ధులు, దివ్యాంగులు సైతం ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆసక్తి కనబర్చారు. ఉదయం ఏడు గంటల నుంచి తీవ్రమైన ఎండ కాయగా సాయంత్రం నాలుగు గంటల తర్వాత ఆకాశం మేఘావృతమై వాతావరణం చల్లబడింది.

గార: మండల కేంద్రం గారలో 57వ బూత్‌లో ఉదయం 8 గంటల ప్రాంతంలో ఈవీఎం వైరు ఊడిపోవడంతో అరగంట సమయం పోలింగ్ నిలిచిపోయింది. కె.సైరిగాంలో వృద్ధులు, దివ్యాంగులు 30 మంది సాయంత్రం ఆరు తర్వాత ఓటు వేసి ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేశారు. వాడాడ, వమరవల్లి, రామచంద్రాపురం, తూలుగు, కళింగపట్నం, గార, బోరవానిపేట అతితక్కువ ఓటర్లు ఉండటంతో నిర్ణీత సమయంలో పోలింగ్ పూర్తయ్యింది. తహశీల్దార్ ఎం.శ్రీను, సీఐ ఎల్.సన్యాసినాయుడు, ఎస్సై కె.కృష్ణప్రసాద్‌లు పర్యవేక్షించారు. రామచంద్రాపురంలో మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన ప్రసాదరావు పరిశీలించారు. ఆయన వెంట డీసీఎంఎస్ ఛైర్మన్ గొండు కృష్ణమూర్తి, సర్పంచ్ గొలివి వెంకటరమణమూర్తి, ఎంపీటీసీ రుప్ప శ్రీనివాసరావు, అంబటి చినబాబు తదితరులున్నారు.

శ్రీకాకుళం రూరల్: రూరల్ మండల పరిధిలోని 90 పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. కుందువానిపేట, కల్లేపల్లి ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ, టీడీపీ నాయకుల మధ్య స్వల్పంగా తోపులాట చోటుచేసుకుంది. ఇప్పిలి గ్రామంలో వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు ఎక్కువ మంది ఉండటం చూసి తట్టుకోలేక టీడీపీ అభ్యర్థి గొండు శంకర్ ధర్నాకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు వారిని అక్కడ నుంచి పంపించేశారు.

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ)/అరసవల్లి/శ్రీకాకుళం న్యూకాలనీ/గార: నగరంలో పోలింగ్ సరళిని మంత్రి ధర్మాన ప్రసాదరావు పరిశీలించారు. అరసవల్లి, హడ్కోకాలనీ, బలగ, గుజరాతిపేట, పీఎస్ఎన్ఎం స్కూల్‌తో పాటు గార మండలంలోని పలు ప్రాంతాల్లో పోలింగ్‌స్టేషన్లు పరిశీలించారు. మంత్రి వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారు.


డ్రోన్ కెమెరా దృశ్యాలను పరిశీలిస్తున్న ఎస్పీ రాధిక


గార: వాడాడలో ఉదయం 7 గంటలకే బారులు తీరిన ఓటర్లు


గార: కె.సైరిగాంలో సాయంత్రం 6 గంటల తర్వాత ఓటర్ల రద్దీ


శ్రీకాకుళం: తోపుడు బండిపై వస్తూ..


శ్రీకాకుళం రూరల్: సింగుపురంలో పోలింగ్ జరుగుతున్న దృశ్యం



శ్రీకాకుళం పీఎన్ కాలనీ: ఫారెస్ట్ ఆఫీస్‌లో ఓటేసేందుకు వస్తున్న వృద్ధురాలిని వీల్‌చైర్‌లో తీసుకెళ్తున్న సహాయకులు


గార: రామచంద్రాపురం మోడల్ పోలింగ్ కేంద్రంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు


శ్రీకాకుళం న్యూకాలనీ: హడ్కో కాలనీలో ఉన్న బలగ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల నుంచి బయటకు వెళ్తున్న మంత్రి ధర్మాన


అరసవల్లి: ఒప్పంగి పోలింగ్ స్టేషన్‌లో ఓటు వేసేందుకు వస్తున్న దివ్యాంగులు

ఎచ్చెర్లలో సజావుగా పోలింగ్

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల నియోజకవర్గంలో సోమవారం పోలింగ్ సజావుగా ముగిసింది. ఎచ్చెర్ల మండలంలో 28 గ్రామ సచివాలయాల పరిధిలో ఉదయం ఏడు నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. తోటపాలేం, బడివానిపేట, బొంతలకోడూరు గ్రామాల్లో సాయంత్రం ఆరు తరువాత కూడా స్లిప్‌లు అందజేసి పోలింగ్ నిర్వహించారు. కొన్ని గ్రామాల్లో ఆరు గంటలకు పోలింగ్ ప్రారంభం కావల్సి ఉండగా, ఈవీఎంలు మొరాయించటంతో జాప్యం జరిగింది. సమస్యాత్మక గ్రామాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారు.

జి.సిగడాం :మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎస్పీఆర్‌పురంలో ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే మీసాల నీలకంఠంనాయుడు ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండల రిటర్నింగ్ అధికారి ఉమామహేశ్వరరావు, ఎంపీడీఓ వెంకన్న బాబు పర్యవేక్షించారు.

రణస్థలం: మండలంలోని 87 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరారు. జె.ఆర్.పురంలో 9గంటల వరకు పోలింగ్ సాగగా, జీరుపాలెంలో రాత్రి 10 గంటల వరకు ఓటింగ్ కొనసాగింది. నారువ, కమ్మసిగడాం, వి.ఎస్.పురం, కృష్ణాపురం, మెంటాడ, చిల్లపేట రాజాం పోలింగ్ కేంద్రాల్లో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది.

ఎచ్చెర్ల: లావేరు మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పోలింగ్ సరళిని పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారుల పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేశారు.


ఎచ్చెర్ల క్యాంపస్: కుశాలపురంలో పోలింగ్ జరుగుతున్న దృశ్యం


ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేటలో క్యూలో ఓటర్లు


ఎచ్చెర్ల క్యాంపస్: తోటపాలెంలో బారులు తీరిన ఓటర్లు


జి.సిగడాం: దివ్యాంగుడిని తీసుకువెళ్తున్న కుమారుడు


జి.సిగడాం: ఎస్.పి.ఆర్.పురంలో ఓటు హక్కును వినియోగించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే నీలకంఠంనాయుడు


జి.సిగడాం: వృద్ధురాలిని ఓటు వేయించేందుకు తీసుకెళ్తున్న ఎంపీడీఓ వెంకన్నబాబు


ఎచ్చెర్ల క్యాంపస్: తోటపాలేంలో ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధురాలు


జి సిగడాం: ఎన్నికల తీరుపై ఆరా తీస్తున్న కేంద్ర ఎన్నికల పరిశీలకులు


జి.సిగడాం: గొబ్బూరులో గాయపడిన వృద్ధురాలికి చికిత్స అందిస్తున్న వైద్య సిబ్బంది


రణస్థలం: ఎన్‌జీఆర్‌పురంలో ఓటు వినియోగించుకున్న శతాధిక వృద్ధురాలు


రణస్థలం: మెంటాడలో ఓటు వేసేందుకు గుమిగూడిన ఓటర్లు


రణస్థలం: జె.ఆర్.పురంలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న మహిళలు


ఎచ్చెర్ల:కేశవరాయునిపాలెం పోలింగ్‌బూత్ వద్ద బారులు తీరిన ఓటర్లు


రణస్థలం: పాతర్లపల్లిలో క్యూలైన్‌లోఓటర్లు


ఎచ్చెర్ల: మురపాకలో పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్


ఎచ్చెర్ల:మురపాక కుర్చీలో వృద్ధుడిని తీసుకు వస్తున్న దృశ్యం

ఓటెత్తిన యువత


విశాఖ-బి కాలనీలో ఓటు హక్కు వినియోగించుకున్న గొనప సహస్ర


తొలిసారి ఓటు హక్కు వినియోగించుకున్న యువతి


శ్రీకాకుళంలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎన్ఐటీ విద్యార్థి సాయికార్తీక్



సార్వత్రిక ఎన్నికల్లో యువత ఓటెత్తారు. సోమవారం శ్రీకాకుళం నగరంలోని పలు పోలింగ్ కేంద్రాల్లో యువత పెద్ద ఎత్తున బారులు తీరారు. ముఖ్యంగా యువతీ యువకులు ఓటు వేసేందుకు ఉత్సాహం చూపించారు. మొదటిసారి ఓటు హక్కు సంపాదించి.. ఓటు వేసిన యువతీ యువకులు తమ ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. పోలింగ్ కేంద్రాల వెలుపల సెల్ఫీలతో సందడి చేశారు. సోషల్ మీడియాలో తమ సంతోషాన్ని పంచుకున్నారు. యువతతో పాటు మిగిలిన ఓటర్లు సైతం సిరా అంటించిన వేలిని చూపిస్తూ సోషల్ మీడియాలో తెగ సందడి చేశారు.

–శ్రీకాకుళం న్యూకాలనీ


ఓటు హక్కు వినియోగించుకున్న యువకుడు


శ్రీకాకుళంలో తొలిసారి ఓటు హక్కు వినియోగించుకున్న బీటెక్ విద్యార్థి కాశ్యప్


సెల్ఫీ తీసుకుంటున్న దృశ్యం

ఓటర్ల చైతన్య పోటీల్లో ప్రతిభ

శ్రీకాకుళం కల్చరల్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను చైతన్యం కలిగించే వీడియోలు, పోస్టర్లు తయారుచేసే పోటీలను ఇటీవల కలెక్టర్ నిర్వహించారు. అందులో ఎల్‌బీఎస్ కాలనీ యోగా టీం మహిళలు ప్రతిభ కనబరిచి మూడో బహుమతి కైవశం చేసుకున్నారు. ఈ సందర్భంగా బృందం ప్రతినిధి పద్మశ్రీ మాట్లాడుతూ మొత్తంగా 79 ఎంట్రీలు రాగా తాము రూపొందించిన ఓటరు ఆవశ్యకత వీడియోకు తృతీయస్థానం లభించిందని, కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం, రూ.2వేలు నగదు అందుకున్నామని తెలిపారు. కార్యక్రమంలోవేణు, సుజాత, శోభ, శారద పాల్గొన్నారు.


కలెక్టర్ నుంచి బహుమతి అందుకుంటున్న మహిళలు